Reg. No. 757

అభినవసరస్వతి

యను నొక మాసపత్రిక.

నాగరఖండ స్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు

జానపాటి పట్టాభిరామశాస్త్రిచే

ప్రచురింపఁబడుచున్నది.

జానపాడు.

సంపుటము 20 { 1928 సం॥ ఆగష్టు నెల. } సంచిక 5

విషయములు.

చందానిర్ణయము సంవత్సరమునకు

ప్రధానపోషకులకు	రు 25 0 0	సహాయులకు	రు 5 0 0
పోషకులకు	రు 10 0 0	చందాదారులకు	3 0 0

Printed at the Chandrika Press, Guntur,
and published at Janapadu by the Editor, Astavadhani
Janapati Pattabhirama Sastry,
author of Nagarakhandam, Swarnakaravyavaharam
etc., etc.

ప్రధానపోషకులు.

౧ శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్ష స్వాములవారు, బాజేపల్లి.
౨ శ్రీ శ్రీ జగద్గురు పుష్పగిరి స్వాములవారు, మానెకొండూరు.
౩ బాకరాజు పరాంకుశరావుదేశాయిగారు. యాడవరం.
౪ రామసింగుగారు-నెల్లుట్లపాపురసంస్థానముల మేనేజరు- నెల్లుట్ల.
౫ శ్రీమద్వేంకట శేషారెడ్డి రామచంద్రారెడ్డి దేశముఖుగార్లు, అల్లాదుర్గసంస్థానమ

పోషకులు.

౧ రాజా వెంకటాద్ర్యప్పారావు, బహాదరుగారు, జమీందారుగారు-నూజవీడు.
౨ గూడూరి వీరసాంబశివరావు సర్దేశపాండ్యాగారు, మానెకొండూరు
౩ జాగర్లమూడి కుప్పస్వామినాయఁడుగారు, కారంచేడు
౪ నెల్లుట్ల నరసింహారావుగారు, జనగాం
౫ లింగాల వెంకటరెడ్డి దేశముఖుగారు, కుందవరము
౬ రంగాచార్యులుగారు, ముక్త్యారు, దేశముఖు, మసీదుపల్లె.
౭ చారబుడ్డి రత్నారెడ్డిపటేలుగారు, న్యాలపోగుల
౮ రామయాంబికా పుస్తకభాండాగారము, లక్ష్మీనర్సాపురము.
౯ తంగెడ నరసింహారావుగారు, కరణం, మోర్జంపాడు.
౧౦ టి. లక్ష్మణసింగుగారు, జనగాం
౧౧ రాజా మంత్రిప్రగడ వెంకటహనుమంతరావు, రాఘవరావుగార్లు, లింగగిరి.
౧౨ టేకులపల్లి కృష్ణారెడ్డిగారు, కేశవాపురము.
౧౩ పిశుపాటి వెంకటరాయశర్మగారు, కరవది
౧౪ శ్రీ శ్రీ జగద్గురు అభినవ విరూపాక్ష పీఠాధిపతులు, విశాఖపట్టణంజిల్లా.
౧౫ శ్యామాపంతుల వెంకటేశ్వరరావుగారు, తహశీల్దారు, పాకాల.
౧౬ కొత్వాలి వెంకటేశ్వరరావుగారు, సంగెం
౧౭ లింగాల రంగారెడ్డి దేశముఖుగారు, గణపురం,
౧౮ రాజా కందుకూరు సూర్యప్రకాశరావు బహద్దరు, జమీందారుగారు-దేవిడి.

సహాయులు

౧ కాకుమాను హనుమయ్యగారు, నర్సారావుపేట
౨ మెదక్ కిషన్‌రావు దేశముఖుగారు, నల్లపల్లి
౩ బీరకాయల హనుమంతరావు దేశపాండ్యాగారు, రాయగిరి
౪ లక్ష్మీనరసింహస్వామివారు, యాదగిరి
౫ వెలమకన్ని శోభనాద్రిరావుగారు - శోభనాద్రిగూడెం.
౬ నెల్లుట్ల కేశవరావు దేశముఖుగారు, పాపురం.
౭ వావిళ్ళ వెంకటేశ్వరశాస్త్రిగారు, చెన్నపట్టణము.
౮ పెద్దిభట్ల వీరయ్యగారు, ప్లీడరు బెజవాడ
౯ తిప్పరాజు కామేశ్వరరావుగారు, కరణం, దుగ్గిరాల

అభినవసరస్వతి

సంపుటము ౧౦ { జానపాడు
విభవ సం॥ అధిక శ్రావణమాసము } సంచిక ౫

శ్రీ శ్రీ పండిత ఉమాకాంతవిద్యాశేఖరులవారికి:—

పండితవర్యా !

" నేటికాలపు కవిత్వము " అను మీగ్రంథము 1928 మే నెల వజ్రాయుధపత్రికలో విమర్శించితిని. అందు మీపాండిత్యము మీమేధాశక్తియు నత్యంతస్తోత్రపాత్రములని వ్రాసితిని. అది యథార్థమేయని యిప్పటికిం జెప్పుదును. అందు మీరు గ్రామ్యభాష నుపయోగించితిరి. దానింగూర్చి " వ్యావహారికభాషతో నీకృతిని వ్రాయుట యిప్పటి భావకవులు లోనగువారికిఁ బ్రియమగుటం జేసియు భావకవిత్వాదులనే యిందు విమర్శించుచున్నవారగుటం జేసియు నైనదని యూహించితిని" అని వ్రాసితిని. కాని మీరు వ్యావహారికభాషాప్రియులని యూహింపజాలనైతి. ఇట్లుండ 11–6–28 తేదీని గుంటూరుమండలమందలి కారెంపూడిగ్రామములో జరిగిన " ఆంధ్రులసాహిత్యసభ" కు మీ రధ్యక్షత వహించి యొసంగిన యుపన్యాసముగల గ్రంథముం జదివి తొంటి నాయభిప్రాయమును మార్చుకొని మీరు గ్రామ్యప్రియులని నిర్ణయించుకొంటిని. మహాసభలో మీవంటిమహాపండితులు గ్రామ్యభాషతో నుపన్యసించుటకు మిక్కిలి విచారించితిని. ఇంతపండితులు మీ రీమార్గ మేటికవలంబించినారో తెలియకున్నది. గ్రామ్యవాదులందఱును విద్యాగంధములేని శుంఠలనియు, వారికిఁ జక్కనిభాషాజ్ఞానములేక యీమార్గ మవలంబించిరనియు నూహించుచుంటిని. ఈ వ్యాసము నాశ్చర్యమును విషాదమును గలిగినది.

ఇట్లు గ్రామ్యము స్వీకరించుటలో మీయభిప్రాయ మేమి? సర్వసుబోధక మగుననియా? లేక తెలుఁగు వ్యాకరణములు, నన్నయాది మహాకవుల గ్రంథములు దోషభూయిష్ఠములైయున్నవి కావున నవి స్వీకరింపరాదు. వ్యావహారిక భాషతో మాటలాడిన వ్రాసిన నొప్పుగులుకుచుండుననియా? అట్లయినచో మీరొక వ్యాకరణము వ్రాసి అది సర్వపండితసమ్మతము గావించి తద్విధముగఁ బ్రవర్తించినచో సమంజసముగానుండును. అట్లు చేసినవారు కారు. సర్వజనసుబోధకము నపేక్షించి యందుమేని మీరువ్రాసిన గ్రంథములలో వ్యావహారిక మను పేరుగాని పండితులకును దుర్గ్రాహ్యములగు ననేకవాక్యములు వాడినారు. వ్యావహారికములును గాని వందుఁ బెక్కులు. అవి- "ఉద్దాత్తమైన వాఙ్మయాదులు, ఉజ్జీవింపజేశారు, వాఙ్మయస్రష్టలు, ఆధునికేతిహాసం, వివృద్ధం చేయగలవారు, ఈశుష్కమస్కత్వం, చోదనం సహితం విశిష్టమయినది, అపేక్ష్యఫలం, విశ్రాంతి పరిభృత్యపేక్షఫలాలు, అపతితమయ్యే దుష్టఫలాలు, యత్నలాఘువాద్యపేక్షఫలాలు" ఇత్యాదులే మీవ్యాసము నిండియున్నమాటలు. ఇవి సర్వజనసుబోధకములా? వ్యావహారికములా? మీరుగాని మీతోయము వారుగాని మాటలాడునప్పు డిట్లు మాటలాడుదురా? "విశిష్టమయినది" అని యందురో? "విశిష్టమైంది" అని యందురో? "ఉజ్జీవింపజేశారు" అనిన లోకులకు సుబోధకమై "ఉజ్జీవింపఁజేసినారు" అనిన దుర్బోధకమగునా? "శుష్కమస్కత్వం" పామరగ్రామ్యమా? సామాన్యగ్రామ్యమా? మీ వ్యాస మంతయు నిట్లేయున్నది - మీ భాష మీకేగాని తెలియునట్లున్నది. వ్యాసకర్త లిట్లెన్నడును. వ్రాసి యుండరు. గ్రాంథికమైనను వారిభాష సుబోధకముగానే యుండును. మీభాష పలుగుఱాల కెత్తువచ్చును. అది పగులగొట్టుట సాధ్యము కాదు. ఇట్లే గ్రంథములు వ్రాయవలయునని శ్రీవారి యభిప్రాయమా?

ఆ గ్రంథములు చూచి మీరే సంతోషింపవలెను, గాని యితరులు సంతోషించుటకుమాత్ర ముపయోగింపవని చెప్పుటకుమాత్రము సందేహింపను.

మీరు మీవ్యాసములలోఁ బూర్వపక్షసిద్ధాంతములు పెట్టుకొన్నారు. ఆపూర్వపక్షములు మీరు చేసికొన్నవేకాని యితరులు చేసినవికావు. మీ సిద్ధాంతములకు సరిపడు పూర్వపక్షములే మీరు చేసికొని సమాధానసిద్ధాంతములు మీరేచేసియున్నారు. అవి ప్రమాణములుకావు. ఇతరులు (పండితులు) చేసిన పూర్వపక్షములకు సిద్ధాంతములు మీరుచేసి లోకము నొప్పించినచో నది సమంజసముగా నుండును. అట్లుచేయక యిట్లుచేయుట సమంజసము నానొప్పను. "అవునయ్యా! చెప్పుతున్నాను వినండీ" ఇత్యాదులు మీవ్యాసములో నున్నంతమాత్ర నవి యాక్షేపసమాధానములని నిర్ణయించుటకువలనుపడదని నాయభిప్రాయము. ఇట్లేయుండును. ఇది యత్యుత్తమమైన మార్గమని కాఁబోలు నామాకాంతులు గూడ నిట్లే వ్రాయుచున్నారు. దీనింగూర్చి ముందు వ్రాయుదును.

మఱియు మీవ్యాసములో యతిప్రాసములంగూర్చి విపులముగాఁ జర్చించి అవి పద్యములలో నుండుట తగదనియు, నవి "యత్నలాఘవాద్యపేక్ష ఫలాలకు దూరమవుతున్నవి. మనపద్యం హేయదశలో వున్నది. అనేకదుర్లక్షణాలతో కూడియున్నది" అనియు, ఏమేమోఅనియు, వ్రాయించినారు. మీరును మీయామాకాంతులును యతిప్రాసములతోఁ బద్యములల్లినవారిని (నన్నయాదులను గూడ) దూషించియే యున్నారు. ఉండనిండు. యతిప్రాసముల వలన లేనిపోని పదములు (వ్యర్థపదములు) వేయవలసి వచ్చును. పద్యము చెడుననిగదా మీయభిప్రాయము! యతిప్రాసములలో వ్యర్థపదములు వేసి పద్యము పూర్తిచేసిన నది దుర్లక్షణమై పద్యము సొంపు చెడిపోవు

ననుమాట నిజమే. యతిప్రాసములలో అట్టి వ్యర్థపదములు పడనీక సార్థకపదములున్నచో నాపద్యము మనోహరముగా నుండు నని మీ రంగీకరింతురు గద ! అయినచో నట్టి కవిత్వమునే మెచ్చుఁడు. మః పూర్వకవులు సామాన్యముగా నెక్కడనో గాని సర్వత్ర యతిప్రాసములలో సుమార్గమే యవలంబించి యున్నారు. చిత్తగింపుఁడు:—

"శా॥ వీరావేశము దాల్చి సర్వధనముల్ ♦ వెచ్చింతుగా కేమి ము
క్తారుంబందు నఖండసేతువృతముల్ ♦ కాశ్మీరఖండంపుఁ గే
దారంబుల్ తెగనమ్మఁగాఁ జనునె ని ♦ ర్ధారుండవే వెన్క నె
వ్వారుల్ లేరె సహాబాదరాదులు కుల ♦ ధ్వంసంబు నీకర్హమే॥

"చ॥ విడువుమి యింకనైన నవి ♦ వేకము మామకబుద్ధిపద్ధతిన్
నడువుమి నీకుఁ గావలసె ♦ నా హారికౌస్తుభమైనఁ దెచ్చెదన్
గడుసరి యచ్చకూళ పలు ♦ గాకుల పీడుమూ చేయిమీఁదుగా
నడచిన పూర్ణకాముఁడవు ♦ నా యనుజన్ముఁడ వీవు తక్కువే॥

"తెనాలి రామకృష్ణుఁడు"

"ఉ॥ కంటికి నిద్రవచ్చునె సు ♦ ఖంబగునే రతికేళి జిహ్వకున్
వంటక మిందునే యితర ♦ వైభవముల్ పదివేలు మానసం
బంటునె మానుసంబుగల ♦ యట్టి మనుష్యున కెట్టివానికిం
గంటకుఁడైన శాత్రవుఁ డొ ♦ కండు తనంతటివాఁడు గల్గఁగన్॥

"తే॥ అధికరోషకషాయితస్వాంతుఁడైన
నరపతికి విన్నవింపకు నాయవస్థ
పైత్యరోగోదయంబునఁ బరుసనైన
జిహ్వకకుఁ బంచదారయుఁ జేదుగాదె !!"

"శ్రీనాథుఁడు"

"శా॥ లావొక్కింతయు లేదు ధైర్యము విలోలంబయ్యెఁ బ్రాణంబులున్
ఠావుల్ దప్పెను మూర్ఛవచ్చెఁ దనువున్ డస్సెన్ శ్రమంబయ్యెడిన్
నీవే తప్ప నితఃపరం బెఱుఁగ మన్నింపందగున్ దీనునిన్
రావే యీశ్వర ! కావవే వరద ! సంరక్షించు భద్రాత్మకా

" సీ॥ మందార మకరంద మాధుర్యమునఁ దేలు,
మధుపంబు వోవునే మదనములకు
నిర్మల మందాకినీ వీచికలఁ దూఁగు,
రాయంచ చనునె తరంగిణులకు-"

"పోతన్న"

" ఉ॥ పాటున కింతు లోర్తురె కృపారహితాత్మక ! నీవు ద్రోయ ని
చ్చోట భవన్నఖాంకురము సోకెఁ గనుంగొనుమంచుఁ జూపి
ప్పాటలగంధి వేదన నెపంబిడి యేడ్చెఁ గలస్వరంబుతో
మీటినవిచ్చు గుబ్బచనుమిట్టల నశ్రులు చిందువందఁగన్ ॥ "

" పెద్దన్న "

"శా॥ రాజీవాక్షుల నేచు పాతకివి చంద్రా ! రాజవా నీవు నీ
రాజత్వంబునఁ జక్రముల్ మనిచెనో రంజిల్లి సత్సంతతుల్
తేజంబందెనొ డిందెనో యహిభయోద్రేకంబు తాఁ జెల్లఁగే
రాజై పుట్టుట రశ్మిమాత్రఫలమే రాజౌట దోషార్థమే ॥ "

" రామరాజభూషణుఁడు "

" ఉ॥ కూఁకటి వేణితో నెలుగుగూడకమున్నెఁ గుచప్రరోహముల్
ప్రోకలతోడి సౌమ్యమును బొందకమున్న నితంబసీమకున్
ప్రేకదనంబు కొంత ప్రభవింపకమున్నెఁ బ్రసూనబాణుఁడ

"పింగళి సూరన్న"

" చ॥ అలసి వనంబున న్నిదురనందినదానిఁ బరాపవాదముం
దలఁపనిదాని సాధ్వియగుదానిఁ బ్రజావతియైనదాని నే

కలతకుఁగానిదానిఁ గులకాంత నయో ! నలుఁబోలి వీడిపోఁ
గలిగినవాని నొక్కరునిఁ గంటివొకో యెటనేని బాహుకా ॥ ”

ఇట్లు పూర్వకవులు మహాగ్రంథములువ్రాసి మనకుఁ బరమోపకార మొనర్చియున్నారు. ఈపద్యములలో మీరు మీయభిప్రాయమును రుజువుసేయఁగలరా ? ఇట్టిస్థితిలో “ జీవముగూలఁద్రోసి శవరూపముఁగూర్చిన నన్నయాదులున్ ” “ గీ॥ కొమ్మనామాత్యునకు పుత్రుఁడైననేమి, ఉభయకవులకు ప్రియమిత్రుఁడైననేమి, యతిని గూలార్చి వ్యర్థపదాలజేర్చి, తిక్కనాఖ్యుఁడు చెడుద్రోవ ద్రొక్కినాఁడు” అని యనేకవిధంబుల నన్నయాదులను, శ్రీనాథాదులను, పోతనాదులను దూషించియున్నారు. ఇది న్యాయమని మీ రూహింతురా ? మీరుచెప్పినట్లు యతియన విచ్ఛేదమేకదా ! ఇట్లే సంస్కృతకవుల యభిప్రాయముకాని తెలుగుభాష గంభీరమైనది కాకపోవుటచేతనో మఱియేకారణముచేతనో మనపూర్వులు యతిస్థానమున నక్షరమున కక్షరమేకాని పోలినయక్షరముకాని నిలుపు టుచితమనియు దానివలనఁ బద్యమునకు సొంపుగలుగుననియు నిర్ణయించి యిట్లు నియమంబు చేసియున్నారు. ఇట్లే సంస్కృతములోఁగూడ నక్షరనియమముతో ననుప్రాస మున్నది. అట్లు కవు లెందులకు వాడినారని చెప్పెదరు ? సొంపుగా నుండుననియే గదా ! కాదందురా ? అలంకారశాస్త్రములో శబ్దాలంకారము లున్నవి. వానిగతి యేమిచేయుదురు ? అర్థాలంకారమువలెనే శబ్దాలంకారమును సొంపు సంపాదించుననియే లాక్షణికు లట్లుచెప్పినారు. కవులు వాడినారు. అవి యుత్తమములని లోకమానందించుచున్నది. దానికి మీ రిట్లు ప్రత్యాఖ్యానములు పల్కుచున్నారు. అట్లయినచో మీయభిప్రాయమును బురస్కరించుకొని మీరుగాని మీవాదము నంగీకరించువారుగాని యతిప్రాసములు విడిచి గ్రాంథికముగాఁగాని గ్రామ్యముగాఁగాని మీరొక్కగ్రంథము (కొన్నిపద్య

ములు) వ్రాయుఁడు. నేనుగాని నావాదము సంగీకరించువారు గాని ఆగ్రంథమే వ్రాయుదుము. అదిలోకమునకు నివేదింతము. తదాదరముం బురస్కరించికొని మనమతములను మార్చుకొందము. దీనికి సమాధానము వ్రాయింపుఁడు.

యతియన విచ్ఛేదము. అట్లుచేయవలెను. వెనుకముందులు పదము పడఁగూడదని మీవాదము. ఇది సంస్కృత నియమము. సంస్కృతమునఁ గూడఁ బెక్కుచోట్ల నీ నియమముమీఱి యున్నారు. తెలుఁగున నానియమము పాటింపలేదు. పాటింపకున్నను మీరు చెప్పినట్లు దోషమున్నదని తెలుఁగువా రూహింపక పోవుటయేకాక యట్టి లింకు (గొలుసు) కవిత్వమే మనోహరమని తలంచుచున్నారు. అట్లు కాకున్న "తీర్థానికి తీర్థం ప్రసాదానికి ప్రసాదం" అనునట్లు పద్యముండునని యూహించుచున్నారు. సంస్కృతభాష గంభీరమైనది. దానియందెట్లున్నను లోపము కనుపింపదు. సరే! యతియన విచ్ఛేదము. పదము వెనుకముందులు కలియఁగూడదని కదా మీవాదము. ఇట్టివాదము చేయు మీరును, మీవారును, నాలుగుపద్యములు చెప్పిన నందులో నంతమాత్రములో నీలోపమును లేకుండఁ జేసికొనశక్తిలేనివారైనట్లు ఈక్రిందిపద్యములు సాక్ష్యమిచ్చుచున్నవి. చిత్తగింపుఁడు—

“ సీ॥ రసవిదుడు సిద్ధుడైననా•గార్జునుండు
'శ్రమము దలపక మనవాఙ్మ•యాభివృద్ధి
అక్షరవినోదమన్న మా•త్రాన సుకవి,
బుద్ధిజాడ్యమె మిగిలె వి•ద్వాంసులార
దేశగౌరవమును ప్రతి•ష్ఠించునట్టి,
చదివినంతనె కవిత యా•విర్భవించు
వారకాంతల ఓష్ఠర•సమ్ము ద్రావ,

ధనికు లొసగెడి బహుమాన ములను గోరి
స్త్రీల మన్నారు బుధు లుప దేష్టలయ్యు,
శాస్త్రములు ముట్టి శ్రమ దూర ముగను ద్రోలి
దొరకె నక్షరమైత్రి వి నోదవిద్య,
ఉచితకథలను వీడి దం డగ్గణాలు
యతిని గూలార్చి వ్యర్థశ బ్దాల జేర్చి,
అంధులై యుండ బుద్ధిజా డ్యమ్ము గాదె
నియమయుతముగ నథ్యయ న మ్మొనర్చి,
మతివిహీనత పొంగుచు న్నాము మనము
ఇంతకన్నను గలదె ఆ శ్చర్య మెందు"

ఇత్యాదులు వేనవేలు. ఈచెప్పినపాదములలోని యతులుమీరన్న యతులకు సరిపడియున్నవా? ఇవిమీరు యతులందురా? వీనిని మీరెట్లంగీకరింతురో? గీతమున కీనియమము లేదందురా? అట్లన్నమీకు త్తరము లేదు. యతిప్రాసముల వలన, మానుగ, ఓలి, పన్నుగ; అరసి, పెంపు, తతి లోనగు పనికి మాలినపదములు పడుననిగదా మీయభిప్రాయము. ఇట్టివి సామాన్యముగా మహాకవులు రానియ్యరనియే నాయభిప్రాయమును సూచించితిని. ప్రమాద పతిత మెటనే నుండినంతమాత్రమున గ్రంథము భ్రష్టము, దుష్టమునగునా? ఎన్నటికిని గాదు. పెంపు, తతి, వ్రాతము, లోనగునవి సమర్థము లైనప్పుడే ప్రయోగింతురు. వ్యర్థముగఁ బ్రయోగించునప్పుడు వ్యర్థములని మీరుగాదెవరైన ననకమానరు. మీనిత్యానంద శాస్త్రిగారు నన్నయాదుల కవిత్వములో నిట్టి వ్యర్థపదములు పెక్కులున్నవని వ్రాసినారు. అవియన్నియు నాయాస్థలముల సార్థములే కాని నిరర్థములుకావు. చిత్తగింపుడు "క. జననాథ వేటనెపమునఁ గొనకొని కణ్వాశ్రమమునకున్" ఇటఁ "గొనకొని" వ్యర్థ

మన్నారు. కొనకొని = ప్రయత్నించి; వేట నలసిన దుష్యంతుడు డతి ప్రయత్నమున గణ్వాశ్రమమును బొందగలిగెననుట కట్లువ్రాసిరి. ఇది వ్యర్థమా? "ఆలును దాసియున్ సుతుడు నన్నవి పాయని ధర్మముల్ మహిన్" ఇట మహిన్ వ్యర్థమన్నారు. ఇవి మనుష్యలోక ధర్మములు; దేవలోకధర్మములు గావని సూచన.

"మతిదలపగ సంసారం బతిచంచలము"

సంసారము చంచలమని మతి నూహించిన వానికే తెలియును దక్కనవానికిట్లు తెలియదనుటకు "మతిదలపగ" అనివ్రాసె నిది నిరర్థకము కాదు. "వెలయంగ నశ్వమేధంబులు" ఇందు "వెలయంగ" వ్యర్థమనిరి. వెలయు=ప్రకాశించు, ప్రసిద్ధికెక్కు, అశ్వమేధములు జగత్ప్రకాశమానములుగా జేసినవనుట కట్లువ్రాసె నిది యుత్కృష్టమేకాని వీరన్నట్లు నికృష్టము కాదు. పరిశీలింపుడు. ఇట్లే వారు చెప్పిన వ్యర్థపదములన్న వన్నియు సార్థములే యని మనవి చేసికొనుచున్నాను. ఇట్లు నన్నయాదుల కవిత్వములో జెత్తపదములున్నవని వ్యర్థములని కలమాడినట్లువ్రాసి యతిప్రాసముల వలన నీకష్టము వచ్చినదని వానిని విసర్జించి మీవారువ్రాసి చదివిన పద్యములలో నట్టి వ్యర్థములు పెక్కులున్నవి; దానికేమందురో విందుముగాక.

"శా॥ పూర్వుల్ బోవుపథంబు నేడు విడుటల్ మేమొప్ప మంచందురా
వాల్మీకి ప్రముఖుల్ పురాతనులెకా తన్మార్గమే త్రొక్కుడీ
విద్వద్వర్యులు వారు పూజ్యులగుటల్ కల్లా కవుల్ గారొకో
యీనన్నయ్యకు నెర్రనాభిధునకుం తిక్కన్నకుం జాలరా ? "

ఇందు " పూర్వుల్ బోవుపథంబు " ఇందుపోవు వ్యర్థము. పూర్వులపథమన్న జాలును "మేమొప్పమంచందురా" ఇందు " ఒప్పమందురా " యన్నజాలును " అంచు " వ్యర్థము. " వారుపూజ్యులగుటల్ కల్లా" ఇందు "వారు పూజ్యులుకారా" యన్నజాలును. "అగు

టల్ కల్గా" వ్యర్థము. అపార్థద్యోతకము. అనౌచిత్యము "కవుల్ కారొకొ" ఇందు "కారా, కారో" యన్నఁజాలును. "ఒకో" నిరర్థకము. దండగ్గణం. "ఎఱ్ఱనాభిధునకున్" "నన్నయ్యకున్, తిక్కన్నకున్, ఎఱ్ఱనకున్" అనియుండఁదగు. "అభిధ" వ్యర్థము. అతఁడు పేరు లేనివాడైనప్పుడు చెప్పనొప్పు.

"సంస్కృత భారతమ్ముగొని చూచియు నందు ప్రధానభావముల్
బోనిడి మధ్యమధ్య తమ పిచ్చిప్రసంగము లెట్లొ చేర్చుచున్
జీవము గూలద్రోసి శవరూపముగూర్చిన నన్నయాదులున్
జేసిన భారతోపకృతి యేమిటిదో వివరించి చెప్పుడీ"

ఇందు "భారతమ్ముగొని చూచి" ఇట ధన మిచ్చి కొని యనియా? లేక యీకొని యెందులకు? భారతమును జూచి యన్నఁజాలదా? "కొని" వ్యర్థము. "యు" ఈ సముచ్చయార్థకము నిరుపయోగమనియు, తప్పనియు ననక తప్పదు. "పోనిడి" ఇను = అనుచు, ఇచ్చు, ఈ రెండర్థములు నిటఁ దగవు. ఇది నిరర్థకనిరుపయోగాపార్థక పదము. "తమపిచ్చిప్రసంగము" ఇట "తమ" శబ్ద మక్కఱ లేదు పిచ్చిప్రసంగమన్నఁజాలును. ఇది నిరుపయోగము. "ఎట్లొ చేయుచున్" పిచ్చి ప్రసంగము చేయుచు నన్నచో నర్థము సరిపడును. 'ఎట్లొ' ఇది పై దానివంటిదే. "జీవము గూలద్రోసి" జీవమును గూలద్రోయుట యేమి? అదియొక వస్తువా? జీవముఁబాపియని యుండినఁజాలును. ఇటఁ గూలుననునది యధికము. "నన్నయాదులున్" ఇచటి ద్రుతము పనికిరాదు; సముచ్చయము కాదు. వ్యర్థము. అపార్థకము. "ఏమిటిదో" ఏమిటి + ఇది + ఓ = ఏమిటిదో. ఈరూప మేమిటిదో తెలియదు. ఇది పాదపూరణపుముక్క. "ఏమో" అని కాని "యేమిటో" అనికాని యున్నఁజాలును. "ఇదో" నిరుపయోగాధమపూరణము. "వివరించి చెప్పుడీ" "కొనకొని కణ్వాశ్రమమునకు" ఇందుఁ "గొనకొని" నాక్షే

ంచిన శాస్త్రులుగారేమి చెప్పుదురో. " వారుచేసిన యుక్తాకారమేమో చెప్పుడు" అనినంజాలదా ! ఈవివరించి నిరవసరము నిరుపయోగము. ండర్గణం. ఇత్యాదులు పెక్కులు.

విద్యాశేఖరులవారూ ! మీరును మీవారును చెప్పిన యతి ప్రాసములు వ్యాకరణనియమములు లేని రెండుపద్యాలలో నిన్నిదోష ము లున్నవి. ఇన్ని యూతపదములు, ఇన్ని నిరర్థక నిరుపయోగము లున్నవి. వీనికి మీరేమి సమాధానము చెప్పెదరో వినదుము గాక.

పూర్వులు కవిత్వమున కొక లక్షణ మేర్పఱచినారు. అట్లు సనము నడచుటయే యుక్తము. ఇట్టి స్థితిలో మీరు యతిప్రాసము నర్థహేతువులుగ విడువవలెనని చెప్పినారు. సంతోషము. నేనిప్పుడు ణముకూడ వలదని యొక సిద్ధాంతమును బ్రకటింతును (ఈగణమును మార్చి మీవ్యాసము 13 వ పేజీలో మీరే శంకించుకొని మీరే సమాధానము చెప్పినారు. ఆసమాధాన మంత యుక్తముగా నాకు తోపలేదు. శార్దూలాదుల కన్నే యక్షరము లుండవలయునని నియమ మేమి ? కొక్కొండ వేంకటరత్నముపంతులుగారు సీసముపై నొక ణము వేసి వెండిబంగారములు చేయలేదా ? అట్లే యిప్పుడు వృత్త ములుమార్చి మఱియొకవిధముగా వృత్తము లేలకల్పింపరాదు. అది రచనము కున్న భయమేటికి యతిప్రాసములు మాని గ్రామ్యములో శార్దూలమల్లిన నది శార్దూలమగునా ? దూలమగునా ?

" శా॥ వస్తాడా అని కళ్లుదెర్చుకుని యూఁటుంటేను వాడబ్బతోడ మ్యేరా " ఇట్లు గణాధికముగాను, " శా॥ వస్తాడా - - 3 - - కళ్ళ దెర్చుకుని - - - పిస్తాను రా " ఇట్లు గణసంకుచితముగాను పద్యము నదివిన మీరు చెప్పిన దహువునకు బాగుగానే సరిపోవును. మీవంటి పండితోత్తములు బాగులుదేరి వ్యాకరణము, యతిప్రాసములు విడిచి పెట్టవలయు నన్నప్పుడు మఱియొకపండితుఁడు బయలుదేరి పైఁబద

మును ప్రకటించును. దానినిగూడ మనము త్రోసిరాజనఁగూడదు విచా రించుకొనుఁడు. మఱియును—

మీరు తెలుఁగు భాషలోఁ బ్రకృతిప్రత్యయములు మార్చి వ్యాక రణమును గంగలోఁ గలిపి ప్రవర్తించుచున్నారు. అది యెట్లుతగునో తెలియదు. ఈ తెలుఁగు భాషలో మార్చి వ్యవహరించినట్లు సంస్కృత భాషలో నేటికి మార్చుకుంటిరో తెలియదు. వ్యవహారమునుబట్టియందు లేని విష్ణు + ఆలయము = విష్ణ్వాలయము. దీనికి వ్యవహారము విష్ణాల యము. ఇట్టి శబ్దము లన్నియు సౌకర్యార్థము కాలలింగాదులు వివక్షింపక—

" శ్లో॥ విష్ణాలయం సహపితః మాతేన గతవాన్ కపీ
రామసీతసమేతం తం నమో తే హరి వానరః "

ఇట్లు శ్లోకము లల్లరాదా? మీ రీవ్యాసాదిని సంస్కృతశ్లోక మును బూర్వమార్గానుసారముగ వ్రాయ నేమిటికి? అట్లనుసరింప కున్న దోషమని తోఁచికదా మీ రిట్లు చేసినారు. ఈ యభిప్రాయము తెలుఁగున మీకేటికిఁ గలుగక పోయెను? తెలుఁ గంత నీచమని యూహించితిరా? అట్లెన్నటికి నూహింపకుఁడు. " దేశభాషలందుఁ దెలుఁగు లెస్స " అని ప్రసిద్ధినొందిన భాష కాని వట్టిభాష కాదు. కావున మహావిద్వాంసులైన మీరు నన్నయ, తిక్కన, యెఱ్ఱన, శ్రీనా థుఁడు, పోతన, పెద్దన, ప్రభృతి మహాకవుల పద్యములు పాడుపాడ నియు, భారతమును శవరూపము చేసినాడనియు, దూషింపక వారి కవిత్వ మభాసమనియు, వారివి దుర్లక్షణములనియు నిరసింపక యిప్ప టికి మీ దురభిప్రాయమును మార్చుకొని పూర్వకవుల సుమార్గ మవ లంబింతురుగాక యని కోరుచున్నాను.

దీనికి మీరేదేని సమాధానము వ్రాసిన నేను మఱియు బదులు వ్రాయుదును.

నేటికాలపు సభలు యథార్థకథనము

ఆంధ్రపండితకవులు విధవలా?

ఆంధ్రభాషాభిమానులారా — నేటికాలమున జాతిసాంకర్యము — ధర్మసాంకర్యముతోపాటు భాషాసాంకర్యము అనగా గ్రామ్యగ్రాంధిక భాషావాదము ప్రబలిన యీదినములలో 9—6—28 తేదీని గుంటూరు జిల్లా కారెంపూడిలో ఆంధ్రులసాహిత్యసభ జరుగునని ఆంధ్రపత్రికలో చదివి యీమండు వేసంగిలో వ్యయప్రయాసముల కోర్చి వెళ్ళితిని. ఆరోజుఉదయం పండితవిద్యాశేఖర అక్కిరాజు వుమాకాంతకవిగారును వారితమ్ముడుగారును వారి పెదతండ్రికుమారుడు అక్కిరాజు నిత్యానందశాస్త్రిగారును వారి ప్రియశిష్యు లనదగు శతావధాని కన్నెగంటి ప్రభులింగాచార్యులుగారును దర్శనమిచ్చిరిగాని ఆంధ్రకవిపండితు లెవరును రాలేరి. కొందరు సామాన్యసంస్కృతపండితులు పదిమందికి లోగా వచ్చిరి. మధ్యాహ్నం వంటిగంటకు ఆహ్వానసంఘాధ్యక్షులగు మ॥ రా॥ కోలా కేశవరెడ్డిగారును సభనలంకరించి తమ మృదుమధుర వాక్కులచే సభికులకు స్వాగతోపన్యాస మొసంగిరి. తదుపరి నిత్యానందశాస్త్రిగారు "స్వాగతపద్యా" లను పేర తృతీయపంథలో కొన్ని పద్యములును "కవితాజిజ్ఞాస" యనుపేరుతో కన్నెగంటి ప్రభులింగాచార్యులుగారు కొన్నిపద్యములు చదివిరి. యీపద్యములు తృతీయ పంథాయంటేసి కారణ మేమన యిదివరకు గ్రామ్యగ్రాంథిక భాషావాదములు రెండుగలవు — విద్యాశేఖరులవారి తృతీయపంథాలో వ్యాస వాల్మీకి కాళిదాసాది సంస్కృతకవులపద్యముః (వృత్తము) లవలె యతిప్రాసనియమములు మానుటయు గద్యంలో యిస్తాడు

అస్తాదు మున్నగు గ్రామ్యపదములు వాడుటయునై గాన్పించెడి" యీ విషయము అధ్యక్షోపన్యాసములో విద్యాశేఖరులవారు విశదపరచిరి_

ఈయధ్యక్షోపన్యాసమునకు పూర్వం చిత్తూరిజిల్లాతిక్కవోలో పంచాగం గుండయ్య=మార్గసహాయచారివలె ప్రశ్నోత్తరము (ఆక్షేప సమాధానము) లు వ్రాయబడి అచ్చొత్తించబడినదిగాన పండితులు చేయు ఆక్షేపణలేమి దానికిసమాధానమేమియో తేలను—ఇట్లు ఆహ్వానసంఘాధ్యక్ష సభాధ్యక్షకోపన్యాసాది కార్యక్రమమయిన తర్వాత అధ్యక్షులగు విద్యాశేఖరులవారు సంస్కృతభాషాభూయిష్ఠమగు తెలుగు పద్యములలో యతిప్రాస లుండగూడదని కొంతచర్చ జరిపిరి. నిత్యానందశాస్త్రిగారి పద్యములలో వెనుకటికవులు సులక్షణసారాది లఘులక్షణగ్రంథములు చదివి భాషను పాడుచేసిరనియు ప్రభులింగాచార్యులుగారు పెద్దకుండ కెసరుబెట్టినట్లు శబ్దానుశాసన బిరుదాంకితుడగు నన్నయభట్టుగారిని వుభయకవిమిత్రుడగు తిక్కనసోమయాజిగారినే యతిప్రాసలు వాడి వెర్రివెంగళాయలై రసభావము దేల్చిరి. ఇక వారి మార్గానుయాయులగు శంభుదాసాదికవులను వారి నాదరించిన కృష్ణరాయ శింగభూపాలాది ప్రభువులస్థితి వేరుగ నుడువనేల? అంతట నొకగీతాశాస్త్రవేత్త యుపన్యాస మారంభించగా ప్రస్తుతచర్చకు సంబంధముగామిచే విరమింపుమనిరి. అంతట నేను పండితకోటిలోనివాడ గాకున్నను తదభిమానినగుటచే వేదిక సమీపించి విద్యాశేఖరులవారిని గూర్చి ఇట్లంటి, 'అయ్యా—మీరువిద్యాశేఖరులు—మీరిపు డవలంబించిన మార్గము నన్నయకు పూర్వమెట్లుండినను నన్నయకాలమాది నేటివరకు పండితకవులు పండితప్రభువు లాదరించి అవలంబించిన యతిప్రాస నియమభంగ మొనరించు సభలో మహామహోపాధ్యాయ — కింకవీంద్ర ఘటాపంచానన-కవిరాజాది బిరుదాంకితులేగాక శతావధాని, అష్టావధాని ఆశుకవి

శేఖరాది బిరుదాంకితులు తేమిచే నిది తెలదనియు అట్టివారినిగూర్చి సభజేసి మీ వాదము అనుసరణీయమా పూర్వుల మార్గ మనుసరణీయ మాయని తేల్చుట మంచిదిగాని మీరు మీ సాంగ్రానుయాయు లొకరిద్దరుగూడి సిద్ధాంతీకరించుట పాడిగాదనియు అయినను 'కవుల మం చంతింతగాఁ జల్లితే గాదు చిత్రప్రబంధముల్ సేయవలయు' నని మున్నొక కవి వచించినట్లు నన్నయచేసిన నిబంధానుసారము భారతము రచించి నటులచే తిక్కనాదులు పూర్తిజేసిరి. అయ్యది మూలాను సారముగాదని కవిరాజు శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రిగారు శ్రీకృష్ణభార తమువ్రాసి లక్షణలక్ష్యములు తేటపరచిరి గాన మీవాదానుగుణ్య ముగ వ్రాసిన యొకగ్రంధముగాని యొక ఆశ్వాసపద్యాములుగాని యున్నచో మాకిచ్చినచో నదిబాగున్న చదువుకొందుముగాన మహా మహోపాధ్యాయాది పండితసభలో మీవాదము సిద్ధాంతీకరించక యతిప్రాసలు వాడినవారిని నిందించవలదని కోరగా తాముమరికొందరు వ్రాసినగ్రంథము లచ్చుపడలేదని చెప్పిరి. అంతట నేనూరకుంటిని. గాని వారూరకొనక నొకసామెతకథజెప్పిరి. అదెద్దియన—బృందావనములో రాముడెంత సుందరముగానున్నాడనికొందరు విధవ లానందించుచుండి రట. బృందావనములో నున్నది కృష్ణుడుగాని రాముడెటులుండునని తనవంటివిజ్ఞానియునగా అవిధవలంతా అట్లనగూడదని గొల్లున ఆర్చిరట. దీనిభావమేమన సంస్కృతపదమిశ్రమమైన తెలుగుపద్యమున సం స్కృతవృత్తముల వలెనే యతిప్రాసములుండగూడదనుతాను విజ్ఞుడట యతిప్రాసలుంచుట మంచిదను పండితులు విధవసామ్యులట. మహాభాగ వతముందే మశకానాంతు యాగతిః యున్నట్లునావంటివారొకలెక్కలోని వారు గారుగదా—ఇంకవారు యతిప్రాసావసరవాదముపై మోపిన నిందలు వ్రాయుననవిగావు. వారి అధ్యక్షోపన్యాస కరపత్రముందును— స్వాగతపద్యములయందును—"కవితాజిజ్ఞాస" యను కరపత్రమందును

పెక్కులు గలవు. వాటి నన్నంటి నిట వ్రాయుట సమంజసముగాదు. గ్రంథబాహుళ్యమగును. అవసరమగుచో సభలోగాని స్వయముగగాని గనుపరచెద - ఈనిందాకరపత్రములు ఆ నాటిసభ కరుదెంచిన వారికందరకు లభించినవి. విద్యాశేఖరులవా రిదివరకు చెన్నపురి—బందరు—రాజమహేంద్రవరము మున్నగు చోటుల సభలు గూర్చి "వ్యాకరణసిద్ధాంతాలు" అనుపేర నుపన్యసించి తదుపరి "నేటి కాలపు కవిత్వము" అనుపాత్రము రచించినపుడు కని వినినపండితు లూరకుండుటచే నది "యక్స్పార్టిడిక్రి" వంటిదై తుదకు యతిప్రాస నియమ వాదులు విధవలనునంతటిస్థితికి దెచ్చినది. వారు వాడినపదములు దైవసాక్షిగా నామాతృపాదసాక్షిగా యథార్థకథనమును శీర్షికతో దెల్పితిగాన సంఘసంస్కర్తలు ఐచ్ఛికమని చేయించిన విధవా వివాహ జాత్యంతర వివాహదేవాలయాది ధర్మసంస్థలలో పంచమ ప్రవేశాది దుష్టశాసనము లొనరించినపు డుపేక్షించుట నిపుడు మన బాలబాలికలకు గర్భాధాన వివాహవయో నిర్ణయశాసనములు శిక్షాపాత్రములు చేయ నుంకించుచున్నట్లు నీయతిప్రాసనియమహీన సిద్ధాంతము పాముకొని పండితకవి—పండితప్రభువుల నందరిని విధవల జేయకమానదు. ధవ యన పోషించు ప్రభువుగదా—అట్టి పండితాదరణగల ప్రభువులు లేమిచే విధవలయితిమని మిన్నకుండక పండిత సభగూర్చిగాని పత్రికావాదము మూలమునగాని నీవిధవాసమస్యయగు .యతిప్రాసనియమరహితపద్యరచనావాదపు నిజసిద్ధాంతము బయలుపరుప గోరుచున్నా

శ్రాద్ధకర్తృభోక్తృ నియమములు.

తే॥ మంత్రమున లోపమున్నను మఱి సవిధిఁ బెట్టకున్నను యుక్తమైనట్టివేళ
సలుపకున్నను శ్రాద్ధ మత్యలఘుదక్షిణాయుతంబైన సంపూర్ణమై యెసంగు
తే॥ కానఁ బితరులకుం దన కోన్నృపాల ! నిత్యతృప్తినిగోరు మనీషులెల్ల
దక్షిణాహీనముగఁ బెట్టఁదగదు శ్రాద్ధ. మింతకన్నను వచియింప నేమిగలదు ?
తే॥ చవిటినేలను గురియు వర్షంబుపగిది బధిరునెదుటను బాడెడి పాటభంగి
నంధకారంబునందాడు నాటవోలె దక్షిణాహీనమైన శ్రాద్ధము వృథయగు. ౧౭౪
తే॥ శ్రాద్ధకర్తయు భోక్తయుం దద్దినంబునందు నిష్కాములై యుండనగు మహీశ !
యాచరింపంగఁదగదు స్వాధ్యాయపఠన. మితరసంవసథంబున కేగఁదగదు.
తే॥ శ్రాద్ధదినమున భామినీశయ్యమీఁది కేగు కర్తల భోక్తల యింద్రియంబుఁ
దినును దన్మాసమెల్ల బితృవ్రజంబు. రతియొనర్చిన నొకవత్సరంబు గుడుచు.
తే॥ శ్రాద్ధముంబెట్టి తినియును శ్రద్ధతోడ నయ్యహమునందు స్వాధ్యాయ మధ్యయనము
సల్పునటువంటివారు వత్సరమువఱకు వ్యర్థతచ్ఛ్రాద్ధఫలులయి వ్యథపడుదురు.
తే॥ శ్రాద్ధముం బెట్టియేనియు శ్రాద్ధమున నిమంత్రితుండయియేని యేమానవాధ
ముండు గ్రామాంతరమునకుం బోవు వాఁడు శ్రాద్ధమంతయు వ్యర్థముం జలుపు భూప !
తే॥ శ్రాద్ధనియమితుఁ డరుదెంచి సవిధమందె యుండఁ దచ్ఛ్రాద్ధభోజన మొరుఁడొనర్ప
గూడ. దట్లు లొనర్చినవాఁడెకాక కర్తయును దుర్గతిం గూలఁగలఁడు దాన.
కం॥ శ్రాద్ధముఁ బెట్టినవాఁడును శ్రాద్ధాన్నముఁ దిన్నవాఁడు శ్రాద్ధదినమునఁ
గ్రుద్ధత నితరులతోఁ గలహోద్ధతులైరేని వ్యర్థ లోనృప ! వారల్. ౧౮౦
ఆ॥ కాన యత్నపూర్వకముగ నీకార్యము ల్సల్పఁదగదు వారు శ్రాద్ధదినము.
కర్తకోర్కెఁదీర్పఁగలుగు కామ్యశ్రాద్ధముల వచింతు వినుము భూప ! యిఁకను.

కామ్యశ్రాద్ధములు.

సీ॥ గుణరూపముల్గల్గు కోమలిం గోరుచో భాద్రశుక్ల ప్రతిపద్దినమున
ఘనరూపసంయుక్త కన్యకం గోరుచో నదియుపక్షపు ద్వితీయాదినమున
ననిలవేగములైన యశ్వము ల్గోరుచో నావలిదగు తృతీయాదినమునఁ
బశుపంచలోహము ల్పడయంగఁ గోరుచో మీఁదటిదగు చతుర్థిదినమున
మంచికొడుకులఁ గోరుచోఁ బంచమిని స్వవంశజులవల్లఁ బరలోకవర్తియగుచు
శ్రాద్ధముం బొందఁగోరుచో షష్ఠినాఁడు పెట్టవలె శ్రాద్ధముం బితృప్రీతిపొంటె.

సీ॥ సప్తమి శ్రాద్ధంబు జరిపినవారికి గ్రైష్మశారదకృషిం గలుగు సిద్ధి.
యష్టమి శ్రాద్ధంబు నాచరించినవాఁడు క్రయవిక్రయక్రియ ఘనతఁగాంచు.
నవమీతిథిం గృతాన్నశ్రాద్ధుఁడగువాఁడు సౌభాగ్య రోగనాశనములొందు.
దశమీదినమున శ్రాద్ధముఁబెట్టువానికి సర్వకార్యములును సఫలమగును.
నవల నేకాదశిని శ్రాద్ధ మట్లు చేయ ధనము ధాన్యంబు రాష్ట్రసాదంబు నొసరు
ద్వాదశీశ్రాద్ధదాత దాఁ బ్రవరులైన పుత్రకుల నిష్టపశువులం బొందు నధిప! ౧౮౩

క॥ తనకుం బితరులకును ముక్తినిగోరు సేవండు సంతతిం బొందకయే
మనియెడి నెవఁ డవ్వానికిఁ జనును త్రయోదశిని శ్రద్ధ శ్రాద్ధము జరుపన్. ౧౮౪

తే॥ సంతతింగోరువాఁడు తచ్ఛ్రాద్ధకర్మ మాచరించిన వంశక్షయంబయగును.
దత్త్రయోదశియందు సంతానవృద్ధి యనభిహితమయ్యె వేదంబునందదేమొ.

తే॥ భాద్రబహుళత్రయోదశి భక్తితోడ శ్రాద్ధముంబెట్టు పుత్రవర్జనము మాకు
లమున లేకుండుఁగాకని లలిని బితరు లాత్మ వాంఛించుచుండెద రన్వహంబు.

క॥ హరిహయుఁడు మున్ త్రయోదశి విరివిగ శ్రాద్ధంబుజరుప వెస్వెంటనె తా
మరణించెను దత్సూనుఁడు. ధరణీశ! సపుత్రకుండు తగ దది పెట్టన్. ౧౮౭

ఆ॥ జ్వాలన జల విషాహి శస్త్రాదికముచేత నీల్గి నరకబాధ లెనయు వంశ
జు లుత్తరింపఁగలరు క్షోణీశ్వరా! చతుర్దశిని బెట్టునట్టి శ్రాద్ధమునను.

క॥ ఇఁక దర్శశ్రాద్ధక్రియ ప్రకటంబే. యది యొనర్పఁ బడయును దత్ప్ర
కృకలశ్రాద్ధంబుల ఫల, మకలంకా! యేల పెక్కువ్యాహారంబుల్. ౧౮౯

క॥ ఇవి కామ్యశ్రాద్ధంబులు. వివరంబుగ వీనివిధము వినుజనులును న
య్యవి చేసినవారొందెడి యవితథఫల మొందఁగల రిలాధిప! రూఢిన్. ౧౯౦

—* శ్రాద్ధార్హద్రవ్యసృష్టి *—

ఆ॥ సస్యముల సృజించు స్రష్టచే నిర్మింపఁబడియెఁ దిలలు భూప! ప్రథమమందు.
అందువలన నవ్వి యతిపవిత్రంబులై పైతృకముల వాడఁబడుచు నుండె. ౧౯౧

ఆ॥ పుష్పజాతులందుఁ బూర్వము శతపత్రి సృజనసేయఁబడియె నజునిచేత.
నదియె హేతువునను నానస్థభూపాల! ముఖ్యమయ్యె శ్రాద్ధములను నదియు.

క॥ ధాతువులను సృజియించుచు నాతం డెల రూప్యజాతి నాదిని జేసెన్.
ప్రీతులఁగావించెడి నదె హేతువుచే దక్షిణలను నిద్ది పితాళ్ళన్. ౧౯౩

ఆ॥ రజతపాత్రలందు ద్విజహస్తములఁ బితృప్రీతికొఱకె దేని పెట్టఁబడినఁ
గలుగ దయ్యు గాంతకాలంబునందేని యంత మాపితాళ్ళ కవనినాథ! ౧౯౪

తే॥ వెండిగిన్నెలులేని యుర్వీసురుండు వాని పేరేని కీర్తింపవలసియుండుఁ,
గీర్తనంబునఁగూడ నానర్తభూప! సంతసింతురు పితరులు శ్రాద్ధమందు. ౧౯౫

క॥ రసములలోపల నధిపా! వెస మధువును దా సృజించె విధి ప్రథమమునం,
దసమానమగుచు నటు తద్రసము పితాళ్ళను గరంబు తనిపెడి జగతిన్. ౧౯౬

క॥ సృష్టాన్నవిశిష్టంబై యిష్టంబగు నితరరసము లెల్లఁ గలిగియున్
దుష్టియిడ దప్పితాళ్లకు స్పష్టంబుగ మధువులేని శ్రాద్ధము భూపా! ౧౯౭

ఆ॥ అంతొ యింతొ శ్రాద్ధమందున స్వచ్ఛమా మధువులేనియెడల "మధువుమధు"వ
టని తదాఖ్యయేని ఘనతఁ గీర్తింపనొఁ బితృగణంబు తృప్తిఁబెట్టఁబొంటె. ౧౯౮

క॥ శాకముల వరుసలోపల నా కమలాసనుఁడు తా నిలాధిప! కరివే
పాకును సృజియించినవాఁ డాకారణమునఁ బితాళ్ల కది తృప్తియిడున్. ౧౯౯

ఆ॥ కాలసృష్టిఁ గుతపకాలంబు మొదలయ్యె నట్టుగాన దానియందె పెట్ట
నగును శ్రాద్ధకర్మ మాత్మకుం బితరుల కెపుడు సౌఖ్య మిచ్ఛయించు బుధుఁడు.

క॥ వీరుత్సృష్టిని దర్భలు ప్రారంభమునందుఁ జేయఁబడి యుండుటచే
నో రాజవర్య! యయ్యవి యీరస శ్రాద్ధార్హమయ్యె నేమనవలయున్. ౨౦౧

ఆ॥ శ్రాద్ధయోగ్య భూసురవ్రజసృష్టి దౌహిత్రు లాద్యు. లంగహీన సమధి
కాంగ శౌచహీనులైనను యోజ్యులు శ్రాద్ధములఁ బితాళ్ళు సంతసింప. ౨౦౨

ఆ॥ పంకజాసనుండు పశువుల సృజియింప నావు లాదిఁ బుట్టె. నందువలన
వాని పాలు నెయ్యి యానర్తభూపాల! శ్రాద్ధములను గడుఁ బ్రశస్తమయ్యె. ౨౦౩

క॥ అజుని ప్రజాసృజనక్రియ ద్విజులును నస్వప్నసృష్టి విశ్వేదేవుల్
భుజభవ! మొదలేర్పడి రెల్లజనులు శ్రాద్ధముల వారలను మును గొలువన్. ౨౦౪

క॥ ఆవిశ్వేదేవతలు యథావత్ప్రిథమార్చితులయి తగు రక్షణమున్
గావింతురు శ్రాద్ధంబుల. నేవిధమగు ఛిద్రములును నిఁక నుండ వటన్. ౨౦౫

తే॥ యిట్టి ముఖ్యపదార్థంబు లేరుపఱచి స్రష్ట సృష్టించెఁ బూర్వంబు శ్రాద్ధకర్మ.
మంత వేల్పులు నిర్మితులైరి. కాన వార లత్యంతవిఖ్యాతులైరి మున్ను. ౨౦౬

క॥ పితరులకిచ్చినదానికి క్షితిలేనటుచేయు శ్రాద్ధసర్వస్వము నే
నతిగుహ్యము నీకుం జెప్పితి నానర్తావనీశ! పృథుతరకోశా! ౨౦౭

క॥ శ్రాద్ధము పెట్టంబడునెడ బద్ధశ్రద్ధను భుజించు బ్రాహ్మణుల కడన్
శుద్ధత నిది చదివినఁ దచ్ఛ్రాద్ధం బగు నక్షయంబు క్ష్మాపాలమణీ! ౨౦౮

ఆ॥ చాలశ్రద్ధ దీని శ్రవణించునవ్వాఁడు విహితమైన శ్రాద్ధవిధి నొనర్చు
వాఁడు వడయు ఫలము వడసెడి నానర్తమనుజనాథ! శ్రితసమస్తగాథ! ౨౦౯

—♦ శస్త్రాదులవలనఁ జచ్చువారికిఁ బెట్టు శ్రాద్ధము ♦—

సీ॥ శస్త్రంబువలననను జచ్చినవానికి నపమృత్యువశుఁడైన యట్టివాని
కుపసర్గమున మృతినొందినవానికి విషమునఁ బ్రాణము ల్విడుచువాని
కాశుశుక్షణి దగ్ధుఁడైనట్టివానికి జలములలోఁబడి సమయువాని
కాశీవిషవ్యాఘ్రహతుఁడైనవానికి నుద్బంధనంబున నొరగువాని
కల్ల భాద్రచతుర్దశియందు శ్రాద్ధమాచరించినఁ దృప్తియగు నవనిపాల! ”
యనుడు నానర్తధరణీశుఁ డమ్మునీంద్రు నీక్షణముచేసి భక్తిమై నిట్టులనియె.
ఆ॥ “ ఏల శస్త్రహతుల కీ భాద్రపద చతుర్దశి విధింపఁబడియె శ్రాద్ధకర్మ ?
మన్యులకు మఱేల యానాఁ డనుక్తంబు ? సంశయాస్పదంబు చాల నిద్ది. ౨౧౧
కం॥ ఏకోద్దిష్టంబు సపిండీకరణంబును బ్రశంసనీయంబులు గా.
నేకారణమున నానాఁ డాక్రియ లర్హంబులయ్యె ననఘా! చెపుమా. ౨౧౨
తే॥ శ్రాద్ధమంతయుఁ బెట్టుచు సంయమీంద్ర! యట విశేషించి పితృపక్షమందుఁగూడఁ
బార్వణముసేయ వచ్చెడి పాపమేమి ? తెలుపు మెందుల కది నిషేధింపఁబడియె?”
కం॥ అనియిటు వాక్రుచ్చెడు ముని “ యనఘ! హిరణ్యాక్షుఁడనెడి యసురుఁడు పూర్వం
బునను బృహత్కల్పంబున ఘనసురలకు భయదుఁడగుచుఁ గడు శూరుండై ౨౧౪
తే॥ బ్రహ్మగూరిచి తపముండి బహువిధముల నట విశేషించి భాద్రపదాఖ్యమాస
బహుళపక్షచతుర్దశిం బ్రస్తుతింప నెంతయును మెచ్చి యతఁడప్పు డిట్టులనియె.
శా॥ “ సంతోషించితిఁ. జెప్పు వాంఛితము. వత్సా! యద్ది యీరాని కొం
డంతైనన్ బదులాడ కిచ్చెదను ” నా నయ్యాతుధానుండు “ వా
క్కాంతా! ప్రేతపిశాచభూతతతి రక్షశ్శ్రేణి క్షుత్క్షాములై
చింతన్ నిత్యము భక్ష్యసంచయము యాచింపం దదర్థంబుగన్ ౨౧౫
ఆ॥ తపముసేయుచుంటిఁ. దరణి కన్యారాశి నధివసింప నొక్కయహమునిమ్ము.
తద్దినమునఁ గుడిచి తత్ప్రేతభూతంబు లబ్దమెల్లఁ దృప్తులై వసింప ” ౨౧౬
చ॥ అని వచియించుడు న్నలువ “ య ప్పితృపక్ష చతుర్దశీతిథిన్
జనుఁ డెవఁడేని యాత్మపితృసంఘముగూరిచి శ్రాద్ధముం బొన
ర్చిన నది ప్రేతభూతతతిఁ జెందు మదుక్తి నసంశయంబుగా.
దనుజవరేణ్య! నీవనిన తక్కిన దుర్మృతులున్ సమిద్ధతుల్ ౨౧౭
కం॥ తనుజకృతైకోద్దిష్టంబునఁ దృప్తిం గాంచఁగలరు పొ”మ్మని యపు డా
వనజజుఁ డదృశ్యుఁడగుటయు మనుజాశనుఁ డరిగెఁ దనదు మందిరమునకున్.

ఆ॥ ఆదినమున శస్త్రహతుల కేకోద్దిష్టముం బొనర్చుటకును ముఖ్యహేతు
వును వచించువాఁడ మనుజాధిపవరేణ్య! వినుము సావధానమనముతోడ. ౨౨౦

ఆ॥ శస్త్రనిహతు లాజిఁ జంచలస్వాంతులు కాక పోరిరేని కాశ్యపీశ!
మర్త్యలోకమందు మరల జన్మింపక స్వర్గమందె యుంద్రు సంతసమున. ౨౨౧

కం॥ వెన్నిచ్చి పాఱి శస్త్రముల న్నఱకంబడినవా రిలాపరిపాలా!
కన్నఁ బ్రేతలగుదురని యన్నలువ వచించెఁ బూర్వ మాలించితొకో. ౨౨౨

ఉ॥ సమ్ముఖులయ్యు యుద్ధమున శత్రుల చేతులఁ జిక్కి దీనవా
క్యమ్ములు పల్కుచున్ మఱియు "నాజికి నేటికి వచ్చినార" మం
చుమ్మలికంబుఁ జెందుచును నూపిరివిడ్చినవారలున్ యథా
ర్థమ్ముగఁ బ్రేతలౌదురని తన్మను విట్లనియెన్ మహాప్రభూ! ౨౨౩

కం॥ ఒకయెడ శూరులకైనను వికలంబగుచుండు మనము విస్మృతిచే. వా
రికిఁగాను దద్దినంబునఁ బ్రకటంబుగఁ బెట్టవలయు శ్రాద్ధము తనయుల్. ౨౨౪

తే॥ అధిప! యపమృత్యువశులైనయట్టి యఖిలదేహులుం బ్రేతలగుదురు. తెల్లమిద్ది.
యట్లుగాన విశేషించి యాదినంబు క్షితిని శ్రాద్ధార్హమగునంచుఁ జెప్పఁబడియె.

కం॥ మున్ను సపిండీకరణం బెన్నఁగఁ గావించి పిదప నేకోద్దిష్టం
బన్నది చేయఁగవలయుట కున్నకతంబును వచింతు నోనృప! వినుమా. ౨౨౬

తే॥ జనకుఁ డొకవేళఁ బ్రేతత్వ మెనసియున్నఁ దనయుఁ డానాఁడు పెట్టు తచ్ఛ్రాద్ధమందు
గుడిచి సంతృప్తిపడయును బుడమిఱేఁడ! తాతముత్తాతలకుఁ బెట్టఁదగదు నాఁడు

ఆ॥ పెట్టునెడలఁ దక్కు పేరితలు భూతంబు లసురగణముగూడ నరుగుదెంచి
యపహరించి చనుదు రాశ్రాద్ధమందిచ్చు బహువిధంబులైన భక్ష్యములను. ౨౨౮

తే॥ తాతముత్తాత లిరువురుం దండ్రివోలె వచ్చి తచ్ఛ్రాద్ధపిండంబు లిచ్చఁగొనరు.
కానఁ దచ్ఛ్రాద్ధ మగు వృథా యోనృపాల! దానఁ బార్వణ తగగుచూ తద్దినమున.

కం॥ కావునఁ బితృపక్షీయంబై వెలయు చతుర్దశిని కృతైకోద్దిష్టల్
కావలయుఁగాని పార్వణ మేవారు నొనర్పఁగూడ దిదినిజ మనఘా! ౨౩౦

కం॥ నాగరులు శ్రాద్ధకర్మము నాగరముఖమునసె చేసినన్ సఫలంబౌ.
నేగోత్రనో మనువారికి బాగుగఁ బెట్టినను లేదు ఫలమట రాజా! ౨౩౧

తే॥ వేదవేదాంతవిదులైన విప్రులేని యేల యన్య! లనాచారియేని నాగ
రుండు శ్రాద్ధార్హుఁడాఁ భోతురూపుగలిగి యున్న జ్ఞాతి లభించిన నొప్పుఁ దుదకు.

—* కలియుగమునకుఁ దగిన పుత్రులు *—

ఆ॥ అస్నాతులైనయట్టి యచలామరులఁ బిల్చి యతు సపార్వణముగ నవనినాథ!
శ్రాద్ధమును ద్విజుండు సల్పంగనౌ విపరీతమైన నద్ది వృథయె యగును. ౨౩౩

కం॥ జారజముఖ్యద్విజులను జేరిచి యే పైతృకంబు చేయంబడునో
యో రాజవర్య! యదియును నీరపై నిష్ఫలము. సంశయింపకు"మనుడున్ ౨౩౪

కం॥ అనఁ దత్క్ష్మాపాలుఁడు "మానీంద్రా! జారజాదిమహితశ్రాద్ధం
బే నియతఫలము నిడదను నీ కుడిచిన భయముగలిగె నిజముగ నాకున్. ౨౩౫

సీ॥ కన్నెయం బెండ్లాడి కాఁపురమునకు రా నాపెయందునఁ గన్న యర్భకుఁడును
దాఁ బెండ్లియాడిన తన్వంగి తనయాజ్ఞఁ బరువల్లఁగన్నట్టి బాలకుఁడును
నడిగినవిత్తంబు నిడి యన్యునొద్దనుండి గ్రహించినటువంటి డింభకుఁడును
శరణమెవ్వరులేక చనుదెంచి తనచేతఁ బోషింపఁబడినట్టి పొట్టియుఁ బ్రతి
పన్నుఁడు సహోఢ కానీనులు నరేంద్ర! కుండగోళులు ముఖ్యశిష్యుండు మిత్ర
వారివలనను రక్షింపఁబడినవాఁడు స్వవనసంస్థాపితాశ్వత్థపాదపమును ౨౩౬

కం॥ ఈపన్నిద్దరు సుతులని మా పూర్వికుఁడైనయట్టి మనువు వచించెన్.
బాపులఁగా గణియించుచు నీపగిదిం జెప్పెదీ విదేమి మహాత్మా!" ౨౩౭

ఆ॥ అనుడు భర్తృయజ్ఞుఁ "డయ్యది సత్యంబె. సుతులె వారు ధర్మస్మృతిని జూడ.
మూఁడుయుగములందు ముఖ్యులే యవ్వారు. కలిని మాత్ర మట్లు కారు తలఁప. ౨౩౮

తే॥ అట్టిసంతతి సత్వాఢ్యులైనయట్టి తద్యుగంబులవారికిం దగును గాని
తగునె యత్యల్పమేధసులగుచునుండునట్టి కలికాలజనముల కధములిడక. ౨౩౯

కం॥ ఏతద్వ్యవహారంబు ప్రపాతద మగుఁ గలియుగమున. బహ్వల్పబలం
బై తోఁచు తద్యుగప్రజ కీతీరు విధింపఁబడియె ఋషితతిచేతన్. ౨౪౦

తే॥ కలిని నసవర్ణవుం బెండ్లి సలుపఁదగమి నప్పు డవివాహితలతోడ వ్యభిచరించి
యోనిసంకరమొనరింప నొదవునట్టి సుతుల వితమును వచియింతు క్షితిప! వినుము.

సీ॥ బ్రాహ్మణస్త్రీయందు బ్రాహ్మణునకుఁబుట్టు నధమాధముఁడు చారుఁడనఁగఁబడెడు
బ్రాహ్మణస్త్రీయందు బాహుజునకుఁబుట్టు నాతండు సూతుఁడం చనఁదగియెడు.
బ్రాహ్మణస్త్రీయందు వైశ్యునకుం బుట్టువాఁడు మాగధుఁడనాఁ బలుకఁబడెడు.
బ్రాహ్మణస్త్రీయందుఁ బదజునకుంబుట్టు చెట్టు యంత్యజుఁడనాఁ జెప్పఁబడెడు.
కాన నిట్టిసుతులు కలిలోనవర్జితుల్. ద్వాదశప్రకార తనయులందు
నేడుగురు సుపుత్రు లేన్గురు కుత్సహాంత. లుర్విఁ ద్రోయుదురు స్వపూర్వికులను.

సీ॥ కన్నెరికంబునం గడుఁబ్రీతిఁ బెండ్లాడు నాతియం దొదవు స్తనంధయుఁడును
దల్లిదండ్రులచేతఁ బ్రయుక్తవిధముగా వార్షించి దత్తుఁడౌ నాత్మజుఁడును

గ్రయధనంబు నొసంగి క్రైకొనఁబడినట్టి పూతాత్మగోత్రజ పుత్రకుఁడును
దిక్కులే కల్లాడఁ దెచ్చి పెంచ్చినప్రేమఁ బోషింపఁబడినట్టి బొట్టియఁడును
బ్రాణసంశయదశను గాపాడఁబడిన పిల్లఁడును దనసన్నిధి విద్య నేర్చి
నట్టి దిట్టఁడు స్వారామమందు వేయఁబడి పెరింగెడి పిప్పలపాదపమును ౨౪౩

ఆ॥ భూప! ఘోరమైన పున్నామనరకంబునందుఁ గూలు పురుషు నవనసేతు.
రిట్లుగాన వీరలేగ్దురు సత్పుత్రులై రి కలియుగంబునందుఁగూడ. ౨౪౪

సీ॥ మగతనంబేలేకొ మఱియెట్లొ తనభార్య నొరుసెజ్జఁ జేర్చుపై నొరలువాఁడు
మృతభర్తృకయొ విసర్జితభర్తృకయొ యైన యన్నుఁ బెండిలియాడి కన్నవాఁడు
పెండ్లాడుటకుమున్నె పితృగృహంబున స్వీయకాంత గర్భంబునం గలుగువాఁడు
తా బ్రదికియె యుండఁ దనయాజ్ఞ లేకుండఁ బత్ని జారునివల్లఁ బడయువాఁడు
చచ్చిన పదంపడి బొజుంగు సంగమమునఁ బుట్టువాఁడును స్వర్గముం బొందియున్న
వాని నేనియు మహిఁద్రోయుఁ గాన జారజాతు నామంత్రణము సేయఁ జనదు తిదిని.

— ♦ శ్రాద్ధమందలి మంత్రపూర్వకవిధి. ♦ —

చం॥ అన నెకిమీఁడు "శ్రాద్ధమున కర్హు లనర్హులు నైన విప్రులన్
వినిచినవాఁడ వార్య! వెనువెంటనె నాకు బహుప్రకారులౌ
తనయుల నేర్పరించితివి. తత్పితృతృప్తికి గేస్తుశ్రాద్ధమం
దొనరుచు మంత్రపూర్వవిధి యొయ్యనఁ జెప్పఁగదయ్య ప్రొక్కెదన్" ౨౪౬

కం॥ అన భర్తృయజ్ఞముని యిట్లనియెను. "శ్రాద్ధమునుగూర్చి యామంత్రితులౌ
ఘనవిప్రులఁ దనయింటికిఁ గొనివచ్చి సగౌరవముగఁ గుతపంబగుడున్ ౨౪౭

శ్లో॥ ఆగచ్ఛంతు మహాభాగా విశ్వేదేవా మహాబలాః
యే అత్రవిహితా శ్శ్రాద్ధే సావధానా భవంతు తే. ౨౪౮

మ॥ అని ప్రార్థించి యజించి చుట్టును దిరిపర్యాయంబు లత్యంతభ
క్తి నియుక్తిన్ భ్రమణంబుసేసి యట ధాత్రిన్ జానువు లొత్తిపి చం
దనపుష్పాక్షతయుక్త మర్ఘ్యమిడనౌ ధ్వస్తారిరాజన్య ప
త్తన! యానర్త! ప్రవక్ష్యమాణమగు మంత్రం బిట్లు వాక్రుచ్చుచున్. ౨౪౯

శ్లో॥ అర్ఘ్యమేనం ప్రిగృహ్ణంతు మయాదత్తం ద్విజోత్తమాః
పాదప్రక్షాళనార్థాయ ప్రకుర్వంతు మమప్రియం. ౨౫౦

కం॥ అంతన్ విశ్వేదేవుల నెంతయుఁ గీర్తించు చొకట నిల యలికి శుభ
స్వాంతత నక్షతలుం దిల లంతటనుం జల్లి జందె మపసవ్యముగన్ ౨౫౧

తే॥ తొడిగి పితరులఁగూర్చి యప్పుడమిమీఁద దిలవిమిశ్రితకుశలను ద్విగుణముగను
వైచునది. యిట్లు సకలదైవతక్రియలును సవ్యముగఁ జేయవలయును క్ష్మాబిడౌజ!

క॥ నాందీముఖాన్యమగు పితృబృందంపుం గ్రియలనెల్లఁ బృథివీరమణా!
జందెం బపసవ్యము దోడుగం దగు శ్రాద్ధములయందుఁ గర్తల కెపుడున్. ౨౧౩

క॥ చేతనయినంతమంది ద్విజాతులఁ గూర్చుండఁబెట్టఁజను సాధుజన
త్రాతా! విశ్వేదేవుల ఖ్యాతస్థానమునఁ బ్రాఙ్ముఖంబుగ నుండన్. ౨౧౪

క॥ పితరులస్థానమున ద్విజత్రితయత్రితయంబో లేక త్రితయమొ యొకరో
సుతుచే నుత్తరముఖముగ క్షితిపాలకవర్య! యదియె క్రియ సంస్థాప్యుల్. ౨౧౫

శా॥ "దేవానామిద మాసనమ్మనుచు" నాదేవళ్ళకుం దద్విధం
బావెన్వెంటఁ బితృక్రియంబునకు నపసవ్యంత ప్రయోగంబుతో
వైవంగావలె నాసనంబు నృపతీ! వారందుఁ గూర్చుండి య
ప్డే వారువ్వ "సుఖాసనం"బనుచు నెంతేనిం బ్రమోదంబునన్.

తే॥ అపుడు ఋజుదర్భజలసంయుతాక్షతలును విషమదర్భలు జలతిల ల్వేరఁ
వారి కుడియెడమలయందు వరుసగాను. జేతులం బెట్టఁదగదవ్వి ధూతమతిని.

క॥ ఆతీరున జలదర్భలు చేతులనే పెట్టఁబడినఁ జీయని పితరుల్
వీత తదాసనులయి సంప్రీతిని నటఁ గూరుచుండ మేకొన రాత్మన్. ౨౧౮

తే॥ పితరులను దేవతలను వేర్వేఱ జేయనగును నావాహనము ద్వితీయావిభక్తి.
మఱియొకవిభక్తిఁ జేసిన నరుగుదేర రాఁకటం గుందుచుంగూడ నహాహా! వారు.

క॥ విశ్వేదేవాహూతిని "విశ్వేదేవాస" యనఁగ వెలసెడి మనువున్
విశ్వేశ! యుచ్చరించుచు వేశ్వేతాక్షలఁ దలల వేయఁగవలయున్. ౨౨౦

క॥ అంత "నుశంతస్త్వా"నామంత్రించి పితాళ్ళ వారి మస్తములు తిలా
క్రాంతములు సేయునది. "ఆయంతున"యను మంతరంబున నట జప్యంబౌ.

మంత్రము॥ శంనోదేవీ రభిష్టయ. ఆపోభవంతు పీతయే. శంయోరభిస్రవంతునః. ౨౨౨

ఆ॥ క్షత్రియాగ్రగణ్య! స్వాహాయుతముగ నీమంత్రమును జదువు చంత దేవ
తార్ఘ్యపాత్రలెల్ల నర్ణఃపరిపూర్ణముల్ సల్పవలయుఁ జుమ్ము శ్రద్ధతోడ. ౨౨౩

ఆ॥ అందులో"యవోసి యవయా"యనెడి మంత్రమును బఠించుకొనుచుఁ బువ్వుచంద
నాక్షతలను వైచి యర్ఘ్యంబొసంగనౌ వారి సహపవిత్రపాణులందు. ౨౨౪

క॥ సస్వాహాకారం బట జ్యాస్వామిచయాగ్రగణ్య! "యాదివ్యా" యన్
సస్వరమనువున నుదకము భాస్వరపితృదేవతార్ఘ్యపాత్రల నిడనౌ. ౨౨౫

మంత్రము॥ తిలోసిసోమదేవత్యో గోసవో దేవనిర్మితః
ప్రత్నవద్భిః పృక్తస్స్వధయా పితౄన్ నిమాన్ లోకాన్ ప్రీణాహి నస్స్వధా.

క॥ ఈ పైమంత్రముఁ జదువుచు నాపాత్రలఁ దిలల వైచి "యాదివ్యా" యం
చాపైఁ జెప్పిన మనువున భూపాలా! యర్ఘ్యమీయఁబోలును బిదపన్. ౨౨౬

౧౦ గోటేటి వేణుగోపాలరావుగారు, పోలీసుసబిన్‌స్పెక్టరు, ప్రత్తిపాడు
౧౧ చిక్కరాజు మట్టుపల్లిరావుగారు, చెలమర్తి.
౧౨ రాచకొండ వెంకటరామయ్యగారు, ఎనమదల
౧౩ నారాయణరావుగారు, దాతారుపల్లె
౧౪ రంగరాజు గోపాలకిషన్‌రావు దేశముఖుగారు-షాపురం.
౧౫ జూలూరి వెంకటరత్నంపంతులుగారు, గుంటూరు
౧౬ భాస్కరరాయుని వెంకట రామయ్యగారు, వంగపల్లి
౧౭ కవులూరి నరసింహారావుగారు, తాలూకా గుమాస్తా-నర్సారావుపేట
౧౮ బుడంపాటి సుబ్బయ్యగారు, మర్చంట్, కాకినాడ
౧౯ బేలూరి రామన్నగుప్తగారు, సదాశివునిపేట
౨౦ రాచూరి సుబ్బయ్యగారు - శ్రీ శ్రీ విరూపాక్షసంస్థాన ప్రధానమంత్రి
౨౧ ఘంటంభట్లగారి వెంకటభుజంగముగారు - ముసలాపురం
౨౨ దండు గుండేరావుగారు, కరణము - ముసలాపురం
౨౩ తిగుళ్ళ కృష్ణారెడ్డిగారు. పటేలు - ముసలాపురం
౨౪ కప్పగంతు సుబ్బారావుగారు - పోలీసుసబిన్‌స్పెక్టరు - కొల్లూరు
౨౫ వంగావజ్ఝల రంగయ్యగారు, నర్సారావుపేట
౨౬ మండ చినవెంకయ్యగారు, దండమూడి.
౨౭ శ్యామాపంతుల గోపాలరావుగారు - హైదరాబాద్.
౨౮ తిరుమలనల్లాన్ చక్రవర్తి వరదాచార్యుల అయ్యవార్లంగారు - శాతాపురం.
౨౯ కృష్ణయ్యగారిసంగయ్యగారు-ముసలాపురం
౩౦ కిష్టలం పాపయ్యగారు-ముసలాపురం
౩౧ తాళ్ళవలిస లింగన్న మొకద్దంగారు-గడిపెద్దాపురం
౩౨ కిషన్‌రావు దేశపాండ్యాగారు తాళ్ళపల్లి
౩౩ వెంకటరాజయ్య, మక్తేదారుగారు - సీతారాంపురం
౩౪ సుబ్బారెడ్డి దేశముఖుగారు, క్షీరసాగరం.
౩౫ కుంటుపల్లి రామారావుగారు, సంగెం.
౩౬ చివుకుల శ్రీరామశర్మగారు- నాగులుప్పలపాడు
౩౭ రాయచూరి బండేరావుగారు, అయినాపురం.
౩౮ గజవాడ వెంకటాచార్యులుగారు, అల్లాదుర్గము
౩౯ కకిరాల రామచంద్రయ్యగారు, మముదాపురము
౪౦ లక్ష్మీనారాయణ గౌడు సెట్టిగారు, అందోలు
౪౧ కొండంభట్లగారి వెంకన్న గారు. గుమ్మడిదల
౪౨ లింగాల సీతారామరెడ్డి బండారెడ్డి దేశముఖుగార్లు-నారాయణపురం
౪౩ చెన్నూరి నరసింహారావు దేశపాండ్యాగారు-పెదవీడు.
౪౪ కందాళం కేశవాచార్యులుగారు-కిచ్చన్నపల్లె.
౪౫ కుంటుపల్లి అమృతరావుగారు-సంగెం.
౪౬ మొసలి పాపిరెడ్డి మొకద్దంగారు-కొమ్మెపల్లె.
౪౭ మాణిక్యంగారి బాలచంద్రయ్యగారు-హైదరాబాద.

అభినవసరస్వతి

సంపాదకుడు — నాగరఖండస్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు
జానపాటి పట్టాభిరామశాస్త్రి.

ఇది యొకమాసపత్రిక. ఇందు వర్ణాశ్రమధర్మబోధక గ్రంథములును విమర్శనములును వ్యాసములును బ్రకటింపఁబడును. చందా సం॥ 1 కి రు 3—0—0

ఈ కార్యస్థానమున వెలకుదొరకు పుస్తకములు.

1	కరిణీకోద్ధారిణి [పూరె వీరభద్రకవి]	...	0	4	0
2	వాసంతికాపరిణయ నాటకము	...	0	4	0
3	కంసవధ నాటకము	...	0	8	0
4	చమత్కారమంజరి (సింహాద్రి వెంకటాచార్యులు)		0	4	0
5	విరూపాక్షపీఠగురుపరంపర	...	0	2	[illegible]
6	నీతిగీతులు (సుమతిశతకమునకు సంస్కృతము)	...	0	2	
7	విశ్వబ్రాహ్మణశబ్దఖండనము, బ్రాహ్మణశబ్దవిచారము		0	2	[illegible]
8	విగ్రహారాధన ఖండనఖండనము	...	0		0
9	చిత్తూరుజిల్లాతీర్పు విమర్శనము (పత్రికాధిపతి)	...	0	4	0
10	సంగదోషము	...	0	[illegible]	0
11	అస్పృశ్యతానివారణ ఖండనము (మల్లాది రామకృష్ణచయనులుగారు)		0	8	0
12	వత్సలనీతిశతకము	...	0	1	0
13	శివానందలహరి (తంగెడ రామకృష్ణకవి)	...	0	4	0
14	వర్సారావుపేట శతావధానము (తిరుపతివెంకటీయము)		0	3	0
15	పశ్యాంపుశ్యాం	...	0	2	0
16	పశ్యశబ్దవిచారము	...	0	2	0
17	పురశ్చరణము	...	0	2	0
18	శంతనురాజచరిత్ర	...	0	14	0
19	వర్ణవ్యవస్థ	...	0	4	0
20	స్వర్ణకారవ్యవహారము	...	1	8	0
21	శుద్ధాంధ్రహరిశ్చంద్ర చరిత్రము	...	0	10	0
22	అభినవశాకుంతల నాటకము	...	0	8	0
23	సూతసంహిత-ఆంధ్రము	...	2	0	0
24	స్కాందమహాపురాణాంతర్గతనాగరఖండము (౧ సంపుటము)		1	0	0
25	డిటో నాగరఖండము (౨ సంపుటము)		1	8	0
26	భారతీయప్రబోధము (పిడుపాటి చిదంబరశాస్త్రి)		0	4	0
27	ధర్మనిర్ణయము.		0	4	0
28	భారతకథాతత్త్వనిర్ణయము (మల్లాదిరామకృష్ణవిద్వచ్చయనులుగారు)		0	4	0

అభినవసరస్వతీకార్యస్థానము, జానపాడు, పిడుగురాళ్ళపోస్టు,
గుంటూరు జిల్లా.